# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

బుధవారం | 3 జూలై 2024 | పేజీలు 8


# స్పీకింగ్ ఆర్డర్‌లతో..!

# టౌన్‌ప్లానింగ్ దోపిడీ..?

- గాజులరామారం టౌన్‌ప్లానింగ్‌లో కరెప్షన్ అధికారులకే ప్రాధాన్యత..?
- ఒక్క గాజులరామారం సర్కిల్-26లోనే మూడు అక్రమ నిర్మాణాలకు స్పీకింగ్ ఆర్డర్‌లు..!
- చర్యలు పెండింగ్‌లో పెట్టి.. వసూల్ దారుల అవతారమెత్తిన టిపిఎస్‌లు, న్యాక్ ఇంజనీర్‌లు..?



GREATER HYDERABAD MUNICIPAL CORPORATION
Office of the Dy. Commissioner,
Circle No.26, Kukatpally Zone,
Gajularamaram, Hyd.

Speaking Order issued under TS-bPASS Act 2020 & GHMC Act 1955

No.5066/UC/TPS/C-26/KPZ/GHMC/2024 Dt.27.04.2024

Sub: GHMC – T.P.Section – Circle No.26 – Unauthorizedly constructed the Ground floor + 3 upper floors + raised the columns for the 4th floor and not maintaining the mandatory setbacks beside Sri Mallikarjuna Washing Center situated at Siddi Vinayaka Nagar, Suraram, Gajularamaram – Speaking order issued under TS-bPASS Act 2020/ GHMC Act 1955– Regarding.

Ref: 1.This office permit No.NIL
2.This Office registered under UCIMS vide UC No.5066.
3.This office Show cause Notice No.5066/UC/TPS/C26/KPZ/GHMC/2024 dt: 18.04.2024.
4.Your Reply: Nil.

******

Whereas, it is to inform that you have made the following Unauthorizedly constructed the Ground floor + 3 upper floors + raised the columns for the 4th floor and not maintaining the mandatory setbacks beside Sri Mallikarjuna Washing Center situated at Siddi Vinayaka Nagar, Suraram, Gajularamaram, which is contrary to the provisions of TS-Bpass& GHMC Act and Bye- Laws made there under as given below.

Details of the deviations / unauthorized constructions:

1. You have not obtained the building permission from GHMC.
2. You have Unauthorizedly constructed the Ground floor + 3 upper floors + raised the columns for the 4th floor without taking prior permission from GHMC and also not maintaining the mandatory setbacks beside Sri Mallikarjuna Washing Center situated at Siddi Vinayaka Nagar, Suraram, Gajularamaram.
3. This office is directing you to stop the unauthorized construction work and also directing you to not to proceed with any further construction activities.

Photograph of the unauthorized construction:

సూరారం డివిజన్‌లో 5 అంతస్తుల అక్రమ నిర్మాణానికి స్పీకింగ్ ఆర్డర్..




**మాధవ్ పత్తి..**
**మేడ్చల్ జిల్లా బ్యూరో,**
**పెన్ పవర్, జూలై 2:**

జీహెచ్‌ఎంసి కమిషనర్‌లు ఐఏఎస్ అధికారులు ఉన్నప్పటికీ..! సర్కిల్ కార్యాలయాల్లో టౌన్‌ప్లానింగ్ వ్యవస్థపై దృష్టి పెట్టడంలేదని,విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలతో స్పష్టమవుతుంది.. అక్రమ కట్టడాలతో టౌన్‌ప్లానింగ్ అధికారులు దోపిడీకి పాల్పడుతుంటే..!జోనల్ కమిషనర్, జీహెచ్‌ఎంసి కమిషనర్, చోద్యం చూస్తున్నారు.. టాస్క్ ఫోర్స్ చర్యల పేరిట, కూల్చివేతల జాప్యంతో ప్రమాదకర కట్టడాలను బహిరంగంగానే ప్రోత్సహిస్తున్నారు.. అక్రమ నిర్మాణాలపై అనునిత్యం పత్రికల్లో వచ్చినా సెటిల్మెంట్‌లకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపణలూ ఉన్నాయి.. వివరణకోసం ఫోన్ చేసిన విలేఖరులకు టిపిఎస్ నరేష్, మహదేవపురంలోని ఓ అక్రమార్కునికి ఫోన్ అందజేసి సెటిల్మెంట్ చేసుకోమని చెప్పడం గమనార్హం.. టిపిఎస్‌ల వసూళ్ళు ఉన్నతాధికారులకు వాటాలు వెళ్తున్నందుకే చర్యలు ఉండటం లేదని సర్వత్రా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. టిజి-బిపాస్ చట్టం అమలు చేసిన ప్రభుత్వం..! ఆచరణలో పెట్టడానికి సర్కారు విఫలమైంది.. మున్సిపల్ చట్టప్రకారమే "షోకాజు నోటీసులు"..! చట్ట ప్రకారమే స్పీకింగ్ ఫైనల్ ఆర్డర్‌లు ఇస్తున్న అధికారులు..! చర్యలు తీసుకోవడంలో జాప్యం వహిస్తున్నారు..



GREATER HYDERABAD MUNICIPAL CORPORATION
Office of the Dy. Commissioner,
Circle No. 26,Gajularamaram,
Kukatpally Zone,GHMC.

SPEAKING ORDER

Lr. No:148/W-125/CIR-26/TPS/GHMC/2024 Dt:04.06.2024

Sub:- GHMC- Town Planning Section- Circle No.26 – Unauthorized construction/ Deviation to permit order- Ground+03 upper floors at premises bearing Plot No:07 in Sy.No:285/P situated at Aishwarya Estate, Gajularamram – Reply not received – Speaking order Issued - Regarding.

Ref:-1.Hon'ble High Court Orders Dt: 28.03.2022 in WP No. 23611 of 2021 and WP No. 15787 of 2022.
2. Circular No. 633/TPS/HO/GHMC/2022 Dt: 24.06.2022.
3.This office show cause notice vide Notice No: Lr. No:148/W-125/CIR-26/TPS/GHMC/2024, Dt:27.05.2024.

*****

ORDER:

Whereas it is noticed by the undersigned that, **Smt.Sunitha Bai** has un authorisedly Constructed the Ground+03 upper floors at premises bearing Plot No:07 in Sy.No:285/P situated at Aishwarya Estate, Gajularamram for which this office issued a reference 3rd cited show cause notice on Dt:27.05.2024 with a direction to show cause in writing within (07) days the service of this notice in this regard. On receipt of the above said show cause notice, you have not submitted any reply explanation to this office.

Hence, Speaking Orders issued and directed you to stop the further construction and remove the deviations of setbacks within (15) days from the date of receipt of this notice, failing which necessary action will be initiated following due process of law.

Deputy Commissioner
Gajularamaram, Circle-26,
GHMC.

To,
Sri/Smt.Sunitha Bai,
Plot No:07 ,
Sy.No:285/P, Aishwarya Estate,
Gajularamaram,
(17.518709, 78.420005)

గాజులరామారం ఐశ్వర్య ఎస్టేట్‌లో అక్రమ కట్టడానికి స్పీకింగ్ ఆర్డర్..

- సర్కిల్-26 టౌన్‌ప్లానింగ్‌పై జీహెచ్‌ఎంసి కమిషనర్ దృష్టి సారించాలని పలువురి విజ్ఞప్తి..
- టిపిఎస్‌లు, న్యాక్ ఇంజనీర్‌ల పర్యవేక్షణలోనే అక్రమ కట్టడాలు..!!
- ఇద్దరు టిపిఎస్‌లు 125 డివిజన్ జే.కే.నరేష్, 129 డివిజన్ సంగీత "దొందూ దొందే"..!
- డిప్యూటీ సిటీ ప్లానర్ సంతోష్ కుమార్ హొదాకు ఇచ్చిన ప్రాధాన్యత, విధుల్లో శూన్యం..
- డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి దృష్టికి పలుమార్లు తీసుకెళ్ళినా ప్రయోజనం శూన్యం..!




ఉషోదయ కాలనీ పార్కులో కూల్చివేసిన అక్రమ కట్టడం.. మళ్ళీ పూర్తి..




-2లో

## ప్రభుత్వ స్థలంలో.. రెవెన్యూ హెచ్చరిక బోర్డు..

ప్రభుత్వ భూములు కబ్జాచేస్తే క్రిమినల్ కేసులు నమోదు: తహశీల్దార్..

- దుండిగల్ తహశీల్దార్ అబ్దుల్ సయ్యద్ మతీన్ ఆదేశాలతో ప్రభుత్వ బోర్డు ఏర్పాటు..
- డి.పోచంపల్లి సర్వే నెం.120/11 "ట్రైబల్ వెల్ఫేర్ వసతిగృహానికి కేటాయించిన స్థలం..
- ఇటీవలే ఆక్రమణకు గురికావడంతో అప్రమత్తం అయిన రెవెన్యూ అధికారులు..

-3 లో



## ఇదే నా సంతకం... నా సంకల్పం: సీఎం రేవంత్ రెడ్డి...



- సైన్ బోర్డుపై 'మార్పు మా ప్రభుత్వ బాధ్యత' అంటూ రాసిన సీఎం
- మాదక ద్రవ్యాలపై పోరాటంలో క్రియాశీలక భాగస్వామిని అవుతానని వెల్లడి
- మార్పు మత్తు నుంచి చైతన్యానికంటూ రేవంత్ రెడ్డి ట్వీట్

-4 లో

# స్పీకింగ్ ఆర్డర్‌లతో..! టౌన్‌ప్లానింగ్ దోపిడీ..?

## గాజులరామారం ఐశ్వర్య ఎస్టేట్‌లో స్పీకింగ్ ఆర్డర్.. ఉత్తుత్తిదేనా..?

గాజులరామారం 125వ డివిజన్ ఐశ్వర్య ఎస్టేట్‌లో సర్వే నెంబర్ 285, ప్లాట్ నెం.7లో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణానికి 2024 మే 27న..! గాజులరామారం డిప్యూటీ కమిషనర్ నుండి షోకాజు నోటీసు అందజేశారు.. అక్రమార్కుల నుండి ఎలాంటి సమాధానం లేకపోవడంతో..! 2024 జూన్ 4న ఫైనల్‌గా "స్పీకింగ్ ఆర్డర్" జారీచేశారు.. ఆర్డర్ ఇచ్చిన 15 రోజుల్లో కూల్చివేయాల్సిన అక్రమ కట్టడాన్ని, నెల రోజులు గడిచినా చర్యల్లేవు.. సదరు అక్రమ నిర్మాణ దారులు అధికారులకు ముడుపులు ముట్టచెప్పి యధేచ్ఛగా నిర్మాణ పనులు చేసుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు..















## గాజులరామారం, సూరారం, డివిజన్‌లలో మరికొన్ని అక్రమ కట్టడాలు..

**జీహెచ్ఎంసి టౌన్‌ప్లానింగ్ వ్యవస్థ తాడులేని బొంగరంలా తయారైంది..కేవలం ఒక సర్కిల్‌లోనే అక్రమ నిర్మాణాలతో,అధికారులు ఇంతగా దోపిడీకి పాల్పడుతుంటే..! మొత్తం సర్కిల్‌లో చేసే దందా ఏ మేరకు ఉంటుందో..? సర్కిల్-26 జీహెచ్ఎంసి కార్యాలయంలో ఒక కమిషనర్, ఒక డిసిపి, ఇద్దరు టిపిఎస్‌లు, ముగ్గురు న్యాక్ ఇంజనీర్‌లు.. ఇంత మంది అధికారులు అక్రమ కట్టడాలను నియంత్రించక పోగా..! షోకాజు నోటీసులు.. స్పీకింగ్ ఆర్డర్‌లతో చర్యలకు జాప్యం చేస్తూ.. అక్రమార్కులతో కుమ్మక్కు అవుతున్నారు.. దీనిని టౌన్‌ప్లానింగ్ అధికారిక దోపిడీగా పలువురు ఆరోపిస్తున్నారు..**

- మొదటి పేజి తరువాయి

జీహెచ్ఎంసి అధికారులు అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించడానికే అన్నట్టు విధులు నిర్వర్తిస్తున్నారు.. ఇందుకోసం ఒక సర్కిల్ కార్యాలయం మొత్తం అధికార యంత్రాంగమే కృషిచేస్తున్నారు అనడంలో అతిశయోక్తి కాదు.. సిగ్గుమాలిన విధులు నిర్వర్తిస్తూ బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నారు.. జీహెచ్ఎంసి కమిషనర్ కూడా దృష్టి పెట్టడంలేదని, అధికారుల బరితెగింపుతో స్పష్టమవుతుంది.. మున్సిపల్ చట్ట ప్రకారం "షోకాజు నోటీసులు.. స్పీకింగ్ ఆర్డర్‌లు జారీచేసి మరీ ముడుపులు దండుకుంటున్నట్లు విమర్శలు వస్తున్నాయి.. గాజులరామారం జీహెచ్ఎంసి సర్కిల్-26 టౌన్‌ప్లానింగ్‌లో వసూల్ రాజాలకే దీర్ఘకాలం విధులకు అవకాశం కల్పిస్తున్నారు.. డిసిపి సంతోష్ కుమార్ విధుల్లో ఉన్నదే టిపిఎస్‌ల చేత వసూళ్ళ కోసమే అంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు.. ఇద్దరు టిపిఎస్‌లు జే.కే.నరేష్, సంగీత చేతివాటానికి అక్రమ కట్టడాలతో సర్కిల్-26 పరిధి కళకళలాడుతూ కనువిందు చేస్తున్నాయి.. 125 గాజులరామారం డివిజన్, 129 సూరారం డివిజన్‌లో అక్రమ నిర్మాణాలకు మూడు చోట్ల (పెన్ పవర్ దృష్టికి వచ్చినవి) షోకాజు నోటీసులు, స్పీకింగ్ ఆర్డర్‌లు జారీచేసి మరీ ప్రోత్సహిస్తున్నారు.. ఇదే విషయాన్ని డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి దృష్టికి తీసుకెళ్ళినా ప్రయోజనం శూన్యం..



**ఐశ్వర్య ఎస్టేట్‌లో అక్రమ నిర్మాణానికి షోకాజు నోటీసు, స్పీకింగ్ ఆర్డర్..**

## 129 డివిజన్‌లో స్పీకింగ్ ఆర్డర్ జారీచేసి..! రెండు నెల్లుగా చర్యలు శూన్యం..

గాజులరామారం సర్కిల్-26 టౌన్‌ప్లానింగ్ అధికార యంత్రాంగం బహిరంగ దోపిడీకి పాల్పడుతుంది.. సూరారం 129 డివిజన్ పరిధి సిద్ధివినాయక నగర్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా..! నిర్మిస్తున్న అక్రమ కట్టడంపై నోటీసులు జారీచేసిన అధికారులు చర్యల ప్రస్తావన లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.. ఉన్నతాధికారులకు ఈ విషయం తెలియకపోవడం శోచనీయం.. టిపిఎస్‌లు, న్యాక్ ఇంజనీర్‌లు విధుల్లో ఉన్నప్పటికీ..! కూడా సెట్‌బ్యాకులు లేకుండా "గ్రౌండ్ం3" అంతస్తులు నిర్మించి 4వ అంతస్తుకు పిల్లర్‌లు కూడా రైజ్ చేసినది తెలుసుకుని..! జీహెచ్ఎంసి అధికారులు వారం రోజులు గడువుతో "షో"కాజ్" నోటీసు నెం.5066/UC/TPS/C26/KPZ/ GHMC/2024 dt: 18.04.2024. జారీచేశారు.. అక్రమార్కుల నుండి సమాధానం రాలేదు.. సదరు నిర్మాణానికి సర్కిల్-26 నుండి అనుమతులు కూడా లేవని నిర్ధారణకు వచ్చిన అధికారులు..! ఆతర్వాత స్పీకింగ్ ఆర్డర్‌ను 27-04-2024న టిజి-బిపాస్ చట్టం 2020 అండ్ జీహెచ్ఎంసి చట్టం 1955 కింద స్పీకింగ్ ఆర్డర్ నెం.5066/UC/TPS/C-26/KPZ/GHMC/2024 జారీచేశారు.. అయితే స్పీకింగ్ ఆర్డర్ జారీచేసే నాటికి "గ్రౌండ్ం3" అంతస్తులతో 4వ అంతస్తుకు పిల్లర్‌లు మాత్రమే ఉండగా..! ప్రస్తుతం 4వ అంతస్తుతో పాటు మొత్తం "గ్రౌండ్ం5" ఫ్లోర్‌లు నిర్మించారు.. పెన్ పవర్ దినపత్రికలో రెండు సార్లు వార్తా కథనాలతో జీహెచ్ఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్, సర్కిల్-26 ఉప కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళినా..! తీసుకున్న ముడుపులకు సహాయార్ధం సైలెంట్..! అన్న చందంగా బెల్లం కొట్టిన రాయిలా వ్యవహరిస్తున్నారు..




**స్పీకింగ్ ఆర్డర్ జారీచేసి రెండు నెలలు.. నేటికి చర్యలు శూన్యం..**

## పార్కులో అక్రమ నిర్మాణానికి "స్పీకింగ్ ఆర్డర్"..! అయినా నిర్మాణం పూర్తి..

సర్కిల్-26 పరిధి 125 డివజన్ ఉషోదయ కాలనీలోని పార్కుస్థలం కబ్జాపై..! 2021లో స్వయానా జీహెచ్ఎంసి టాస్క్ ఫోర్స్ కూల్చివేతలు చేపట్టినా..! 2024లో అధికారుల అండతో యధేచ్ఛగా అక్రమ కట్టడం పూర్తిచేయడంలో అధికారుల భాగస్వామ్యం కీలంగా మారింది.. స్పీకింగ్ ఆర్డర్‌లు ఇచ్చామని చెబుతున్న టిపిఎస్ నరేష్..! టాస్క్ ఫోర్స్ చర్యల పేరిట కాలయాపన చేయడం పలు విమర్శలకు తావిస్తోంది.. జీహెచ్ఎంసి టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో 2021 సెప్టెంబర్ 2న దారుణంగా కూల్చివేసిన పార్కుస్థలం కబ్జాలో.. గాజులరామారం జీహెచ్ఎంసి సర్కిల్-26 అధికారుల సహకారమే కనిపిస్తుంది.. 2021లో జీహెచ్ఎంసి టాస్క్ ఫోర్స్ చర్యలతో, ధృడత్వం కోల్పోయిన..! అదే అక్రమ నిర్మాణాన్ని తాజాగా (2024లో) పైపై మెరుగులు దిద్ది ప్రమాదకరంగా నిర్మిస్తున్నారని..! గత మార్చి నెల 18న "పెన్ పవర్" దినపత్రికలో "అప్పుడు కూల్చివేసి..!ఇప్పుడు కట్టుకోమని"..! అన్న శీర్షికతో వార్తను ప్రచురించగా,జీహెచ్ఎంసి అధికారులు ముడుపుల మత్తులో జోగుతున్నారు.. తాజాగా గత నెల 28వ తేదీన "సర్కిల్-26 టౌన్‌ప్లానింగ్‌లో.. ఆ టిపిఎస్‌లదే ఇష్టారాజ్యం"..! అన్న శీర్షికతో జీహెచ్ఎంసి అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా చర్యలు శూన్యం.. 2021 సెప్టెంబర్-2న జీహెచ్ఎంసి టాస్క్ ఫోర్స్ సిబ్బంది కూల్చివేశారు.. దాదాపు రెండు సంవత్సరాలు సైలెంట్‌గా ఉన్న కబ్జాదారులు..! గతంలో కూల్చివేతలతో(2021) శిధిలావస్థలో ఉన్న అక్రమ నిర్మాణానికి తాజాగా(2024), మెరుగులు దిద్ది..! మళ్ళీ పునర్నిర్మాణం చేపడుతుంటే..!! లక్షలు దండుకుని సైలెంట్‌గా ఉంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి..! రంగులేస్తే రైటైపోతాయని ప్రస్తుతం రంగులు కూడా వేశారు..



ప్రభుత్వ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేస్తున్న రెవెన్యూ సిబ్బంది..

# ప్రభుత్వ స్థలంలో..

# రెవెన్యూ హెచ్చరిక బోర్డు



సర్వే నెంబర్ 120/11 ప్రభుత్వ భూమిలో రెవెన్యూ హెచ్చరిక బోర్డు..



అబ్దుల్ సయ్యద్ మతీన్.. తహశీల్దార్ దుండిగల్ గండిమైసమ్మ మండలం..

## ప్రభుత్వ భూములు కబ్జాచేస్తే క్రిమినల్ కేసులు నమోదు: తహశీల్దార్..

దుండిగల్ తహశీల్దార్ అబ్దుల్ సయ్యద్ మతీన్ ఆదేశాలతో ప్రభుత్వ బోర్డు ఏర్పాటు..

డి.పోచంపల్లి సర్వే నెం.120/11 "ట్రైబల్ వెల్ఫేర్ వసతిగృహానికి కేటాయించిన స్థలం..

ఇటీవలే ఆక్రమణకు గురికావడంతో అప్రమత్తం అయిన రెవెన్యూ అధికారులు..

**దుండిగల్, పెన్ పవర్, జూలై 2:** దుండిగల్ గండిమైసమ్మ మండలంలో ఖాళీస్థలం కనిపిస్తే కబ్జా..! ప్రభుత్వ స్థలం అయినా.. ప్రైవేటు స్థలమైనా సరే కబ్జాలు కామన్ అయిపోయాయి..! ముఖ్యంగా దొమ్మర పోచంపల్లి గ్రామ పరిధిలోని సర్వే నెం.120 అంటేనే బికారీలను కుబేరులను చేసిన ప్రభుత్వ భూమి అది.. ఒకప్పుడు ఒకరిద్దరు ల్యాండ్ గ్రాబర్స్ ఉండేవారట.. ఇప్పుడు ప్రజాప్రతినిధులు, వారి అనుచరులు కూడా రంగంలోకి దిగారు.. కబ్జాదారుల సంఖ్య కూడా పెరిగింది.. అర్హతలు పెద్దగా అవసరం లేదు.. కేవలం బరితెగించి అక్రమ నిర్మాణాలు చేపడితే సరిపోతుందట..! కూల్చివేతలకు వచ్చిన అధికారులను నాయకుల సిఫార్సులతో వెనక్కి పంపించే సత్తా ఉంటే చాలట..! ప్రస్తుతం సర్వే నెం.120 ప్రభుత్వ భూమిలో రెండు వర్గాలు మాత్రమే కబ్జా వ్యవహారులు చూసుకుంటున్నాయని ఆరోపణలు.. అయితే ఒకవర్గానికి చెందినవారు..! 120/11 ట్రైబల్ వెల్ఫేర్ వసతిగృహానికి కేటాయించిన స్థలంలోనే కొద్దిరోజుల క్రితం అక్రమ నిర్మాణం చేపట్టగా..! మరో వర్గానికి చెందిన ఇద్దరు..! సదరు అక్రమ నిర్మాణాన్ని కూల్చేందుకు కారణమని స్థానికుల సమాచారం..



120/11 ప్రభుత్వ స్థలంలో 20 రోజుల క్రితం నిర్మించిన అక్రమ నిర్మాణం.. ఫైల్ ఫొటో..



స్థానికుల ఫిర్యాదుతో వెంటనే కూల్చివేసిన అక్రమ నిర్మాణం.. ఫైల్ ఫోటో.. బోర్డు పెట్టింది ఇక్కడే..

## 120/11 ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు..

దుండిగల్ గండిమైసమ్మ మండలం దొమ్మర పోచంపల్లి గ్రామ సర్వే నెం.120/11 ప్రభుత్వ భూమిలో తహశీల్దార్ అబ్దుల్ సయ్యద్ మతీన్ ఆదేశాలతో మంగళవారం ప్రభుత్వ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు.. ప్రభుత్వ స్థలాలు కబ్జాచేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తహశీల్దార్ హెచ్చరించారు.. త్వరలో పెన్సనింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తహశీల్దార్లు పేర్కొన్నారు.. సర్వే నంబర్ 120/11లోని ప్రభుత్వ భూమిని గతంలో "ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహానికి కేటాయించినట్లు తెలిపారు.. ఇటీవల కొందరు వ్యక్తులు అక్రమనిర్మాణాలు చేపట్టగా కూల్చివేసామని..! ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే సహించేది లేదన్నారు.. క్రిమినల్ కేసులు బుక్ చేస్తామని హెచ్చరించారు.. సర్వే నంబర్.120లో అక్రమనిర్మాణాలు చేపట్టడంతో ఇటీవల ఓ కౌన్సిలర్ తో పాటు మరో వ్యక్తిపై క్రిమినల్ కేసు బుక్ చేసినట్లు గుర్తుచేశారు, త్వరలో మరి కొందరిపై చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు..



## ఇదే నా సంతకం... నా సంకల్పం: సీఎం రేవంత్ రెడ్డి...

హైదరాబాద్ పెన్ పవర్:మార్పు... అశాంతి నుంచి శాంతికి, మార్పు అసమర్థత నుంచి సమర్థతకు, మార్పు మత్తు నుంచి చైతన్యానికి అంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. మంగళవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో టీజీ న్యాబ్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో వాహనాలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన డ్రగ్స్ నియంత్రణపై అక్కడ ఏర్పాటు చేసిన సైన్ బోర్డుపై 'మార్పు మా ప్రభుత్వ బాధ్యత... రేవంత్' అంటూ ముఖ్యమంత్రి రాసుకొచ్చారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా మరియు దుర్వినియోగంపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీలక భాగస్వామిని అవుతానని, తనతో పాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారినపడకుండా కృషి చేస్తానని, డ్రగ్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతోన్న తెలంగాణ ప్రభుత్వంలో భాగస్వామిని అవుతానని సైన్ బోర్డులో పేర్కొన్నారు. దీని కింద ముఖ్యమంత్రి పైవిధంగా సంతకం చేశారు.

## పేపర్ లీకులపై మోదీ ఫస్ట్ టైం మాట్లాడుతుంటే : లోక్‌సభలో గందరగోళం



హైదరాబాద్ పెన్ పవర్: ప్రధాన మంత్రి మణిపూర్ అల్లర్లు, నీట్ పరీక్ష పేపర్ లీకులపై లోక్ సభలో మాట్లాడాలని విపక్ష ఎంపీలు నినాదాలు చేశారు. మోదీ ప్రసంగం మొదలైనప్పటి నుంచి దాదాపు గంటసేపుగా లోక్ సభ గందరగోళంగా ఉంది. ఉయ్ వాంట్ జస్టిస్ అంటూ ప్రతిపక్షాల ఎంపీలు నినాదాలు చేశారు. విపక్షాల తీరుపై ప్రధాని అసంతృప్తి వ్యక్తి చేశారు. ఎట్టకేలకు ప్రధాని పేపర్ లీకులపై స్పందించారు. నీట్ పేపర్ లీక్ అంశంపై మోదీ స్పందించడం ఇదే మొదటి సారి. యువత భవిష్యత్‌తో ఆడుకునే వారిని వదిలిపెట్టమని మోదీ హెచ్చరించారు. పేపర్ లీకేజ్ ఘటనపై విచారణ వేగవంతంగా జరుగుతుందని తెలిపారు. ప్రతిపక్షాల నిరసనల మధ్యలోనే ప్రధాని ప్రసంగించారు. చిల్లర రాజకీయాలతో దేశం నడవదని మోదీ విపక్షలపై విరుచుకపడ్డారు. 13 రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఒక్క ఎంపీ సీటు కూడా రాలేదన్నారు. సానుభూతి కోసం రాహుల్ గాంధీ చిన్న పిల్లాడి చేస్తున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి వచ్చిన 99 సీట్లు 100కు కాదని.. 543 సీట్లకు అని మోదీ సెటర్లు వేశారు. దేశ ప్రజలంతా మా వైపే ఉన్నారని ఈ సారి కూడా మరింత వేగంగా పని చేస్తామని ప్రధాని చెప్పుకొచ్చారు. గత పదేళ్లలో 4కోట్ల ఇండ్లు నిర్మించాం.. మరో ఐదేళ్లలో ఇంకా 3కోట్ల ఇళ్లు నిర్మిస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ పాలనలో మొత్తం స్కాంలే జరిగాయని, కాంగ్రెస్ హయంలో రక్షణ రంగంలో అనేక కుంభకోణాలు జరిగాయని ఎద్దేవా చేశారు. దేశప్రజలను తప్పు దోవపట్టించేదుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తుందని ప్రధాని మండిపడ్డారు. హిందువులను అవమానించడమే కొందరికి ఫ్యాషన్ గా మారిందని మోదీ లోక్ సభ ధన్యవాద తీర్మానంలో మాట్లాడారు.

# మత మార్పిళ్లపై అలహాబాద్ హైకోర్టు ఆందోళన



హైదరాబాద్ పెన్ పవర్:మత మార్పిళ్లకు కారణమవుతున్న మత సమావేశాలను ఆపాలని అలహాబాద్ హైకోర్టు ఆదేశించింది. అలాంటి మత సమావేశాలను అనుమతిస్తే దేశంలో మెజారిటీగా ఉన్న ప్రజలు ఏదో ఒక రోజు మైనారిటీలుగా మిగులుతారని ఆందోళన వ్యక్తం చేసింది. యూపీలోని హమీర్ పూర్ నుంచి ఢిల్లీలోని ఓ మత సమావేశానికి ప్రజలను తీసుకెళ్లి మతం మార్పిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కైలాష్ అనే నిందితుడి బెయిల్ పిటిషన్ పై వాదనల సందర్భంగా హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. పోలీసులు నమోదు చేసిన ఎఫ్ ఐఆర్ ప్రకారం మానసిక వ్యాధితో బాధపడుతున్న రాంఫాల్ అనే యువకుడికి ఢిల్లీలో చికిత్స చేయిస్తానంటూ కైలాష్ అనే వ్యక్తి తీసుకెళ్లాడు. వారంలో తిరిగి తీసుకొస్తానని అతని సోదరుడు రాంకాళీ ప్రజాపతికి హామీ ఇచ్చాడు. కానీ ఎన్ని రోజులు గడిచినా రాంఫాల్ ఇంటికి తిరిగి రాకపోవడంతో రాంకాళీ ప్రజాపతి.. ఈ విషయమై కైలాష్ ను నిలదీశాడు. అతన్నుంచి సంతృప్తికరమైన సమాధానం రాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు అతన్ని కిడ్నాప్, యూపీ మత మార్పిళ్ల నిషేధ చట్టం కింద అరెస్టు చేశారు. హమీర్ పూర్ గ్రామం నుంచి కైలాష్ గతంలోనూ చాలా మంది ఢిల్లీలో జరిగే ఓ మత సమావేశానికి తీసుకెళ్లి మత మార్పిడి చేయించినట్లు ఎఫ్ ఐఆర్ లో పేర్కొన్నారు. తాజాగా ఈ కేసు విచారణ సందర్భంగా యూపీ ప్రభుత్వం తరపున అదనపు అడ్వొకేట్ జనరల్ పీకే గిరి వాదనలు వినిపించారు. సాధారణంగా మత సమావేశాల్లో పెద్ద సంఖ్యలో ప్రజలను క్రైస్తవంలోకి మారుస్తున్నారని ఆరోపించారు. హమీర్ పూర్ గ్రామం నుంచి కైలాష్ చాలా మందిని అలా మత మార్పిళ్ల కోసం తీసుకెళ్లాడని.. అందుకు ప్రతిఫలంగా డబ్బు పొందాడని సాక్షులు ఇచ్చిన వాంగ్మూలాలను ప్రస్తావించారు. అయితే ఈ ఆరోపణలను కైలాష్ తరపు న్యాయవాది సాకేత్ జైస్వాల్ తోసిపుచ్చారు. రాంఫాల్ ను క్రైస్తవంలోకి ఎవరూ మార్చలేదని చెప్పారు. అతను కేవలం ఓ క్రైస్తవ సమావేశానికి మాత్రమే హాజరయ్యాడని తెలిపారు. సోను అనే పాస్టర్ ఈ తరహా సమావేశాలు నిర్వహిస్తున్నారని.. ఈ కేసులో ఇప్పటికే అతనికి బెయిల్ మంజూరైందని వివరించారు.

వాదనలు ముగియడంతో కైలాష్ కు బెయిల్ ను నిరాకరిస్తూ జస్టిస్ రోహిత్ రంజన్ అగర్వాల్ తీర్పు వెలువరించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ప్రజలు స్వేచ్ఛగా ఒక మతాన్ని ఆచరించేందుకు, ఆ మతం గురించి ప్రచారం చేసుకొనేందుకు అవకాశం కల్పిస్తోందని చెప్పారు. కానీ ఒక మతం నుంచి మరో మతానికి ప్రజలను మార్చడానికి మాత్రం అవకాశం ఇవ్వలేదని గుర్తు చేశారు. మత మార్పిళ్లను ఇలాగే కొనసాగనిస్తే ఏదో ఒక రోజు దేశంలో మెజారిటీగా ఉన్న ప్రజలు మైనారిటీలుగా మిగిలిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల ఈ తరహా మత సమావేశాలను తక్షణమే ఆపాల్సిన అవసరం ఉందన్నారు.

# గాల్లో ఊగిపోయిన విమానం.. ప్రాణాలు అరచేతిలో పెట్టుకున్న 325 మంది ప్రయాణికులు.. తర్వాత జరిగింది ఇదీ!

### మాడ్రిడ్ నుంచి మాంటెవీడియో వెళ్తున్న విమానం

### ఎయిర్ టర్బులెన్స్‌కు గురై చిగురుటాకులా వణికిన విమానం

### ఈశాన్య బ్రెజిల్‌లో అత్యవసరంగా ల్యాండింగ్

### 40 మంది ప్రయాణికులకు గాయాలు



హైదరాబాద్ పెన్ పవర్:ఇటీవలి కాలంలో ఎయిర్ టర్బులెన్స్ (విమానంలో కుదుపులు) ఘటనలు తరచూ జరుగుతున్నాయి. తాజాగా నిన్న కూడా ఇలాంటి ఘటనే చోటుచేసుకోవడంతో విమానాన్ని అత్యవసరంగా ల్యాండ్ చేయాల్సి వచ్చింది. మాడ్రిడ్ నుంచి మాంటెవీడియో వెళ్తున్న ఎయిర్ యూరోపా విమానం భారీ కుదుపులకు గురైంది. దీంతో విమానాన్ని బ్రెజిల్‌లో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. బోయింగ్ 787-9 డ్రీమ్‌లైనర్ విమానమైన ఇందులో 325 మంది ప్రయాణికులున్నారు. గాలిలో ఒక్కసారిగా కుదుపులకు గురై ఊగిపోవడంతో ప్రయాణికులు హాహాకారాలు చేశారు. వస్తువులన్నీ చెల్లాచెదురుగా పడ్డాయి. దీంతో ఏమాత్రం ఆలస్యం చేయకుండా విమానాన్ని ఈశాన్య బ్రెజిల్‌లోని నాటల్ విమానాశ్రయానికి మళ్లించి సురక్షితంగా ల్యాండ్ చేశారు. అప్పటికే అక్కడ డజన్ల కొద్దీ అంబులెన్స్‌లు రెడీగా ఉన్నాయి. కుదుపుల కారణంగా తీవ్రంగా గాయపడిన 40 మంది ప్రయాణికులను ఆసుపత్రికి తరలించారు. స్వల్పంగా గాయపడిన వారిని చికిత్స అనంతరం పంపించగా, తీవ్రంగా గాయపడినవారు ఇంకా ఆసుపత్రిలోనే ఉన్నారు. గాయపడిన వారిలో స్పెయిన్, అర్జెంటీనా, ఉరుగ్వే, ఇజ్రాయెల్, బొలీవియా, జర్మనీ దేశాలకు చెందినవారున్నారు. ఈ ఏడాది మే నెలలో సింగపూర్ ఎయిర్‌లైన్స్ విమానం కూడా ఇలాగే ఎయిర్ టర్బులెన్స్‌కు గురైంది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన 73 ఏళ్ల బ్రిటిష్ జాతీయుడు మరణించాడు. ఆ తర్వాత వారానికే దోహా నుంచి ఐర్లాండ్ వెళ్తున్న ఖతర్ ఎయిర్‌వేస్ విమానం కూడా ఇలానే కుదుపులకు గురికావడంతో 12 మంది ప్రయాణికులు గాయపడ్డారు. ఎయిర్‌టర్బులెన్స్‌కు వాతావరణ మార్పులే కారణమని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

# వర్షాకాలంలో ప్రభలే వ్యాధులపై అప్రమత్తం



**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సులానగర్ లో మండల వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ చేత ఈ సీజన్లో ప్రబలే వ్యాధులను ఎదుర్కోవడానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆశా కార్యకర్తలకు వైద్య సిబ్బందికి శిక్షణ ఇవ్వబడినది తల్లిపాల ప్రాముఖ్యత తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులు గర్భిణీ స్త్రీని త్వరగా గుర్తించి నమోదు చేసి తగిన పరీక్షలు చేసి హై రిస్క్ గా నమోదైన గర్భిణీకి ప్రత్యేక చికిత్సలు అందించడం సలహాలు ఇవ్వడం ఆసుపత్రిలో సురక్షితమైన కాన్పులను ప్రోత్సహించడం సికిల్ సెల్ ఎనీమియా స్క్రీనింగ్ పరీక్షలు చేసి వ్యాధిగ్రస్తులను గుర్తించడం క్షయ వ్యాధిగ్రస్తులను త్వరగా గుర్తించడం కోసం స్క్రీనింగ్ పరీక్షల్ని పెంచడం ఈ సీజన్లో కలుషితమైన ఆహారం మరియు కలుషితమైన నీటి ద్వారా వచ్చే వ్యాధులైన వాంతులు విరోచనాలు కామెర్లు టైఫాయిడ్ రాకుండా ఉండాలంటే ప్రజలు పరిశుభ్రమైన ఆహారం నీరు తీసుకోవాలని అవగాహన పెంచడం రహదారుల వెంట మరియు అపరిశుభ్రమైన హొటల్స్ లో ఆహారం తీసుకోవద్దని ప్రజలకు అవగాహన కల్పించడం ఈ సీజన్లో మాంసాహారం తీసుకోకపోవడం ఆరోగ్యకరమని ప్రజలకు తెలియజేయడం అలాగే కీటక జనిత వ్యాధులైన మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా మెదడు వాపు బోదకాలు తదితర వ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రత మరియు నీటి నిల్వలు లేకుండా ఫ్రైడే డ్రైడే కార్యక్రమాల ఆవశ్యకతపై అవగాహన పెంచాలని జ్వర పీడితులను త్వరగా గుర్తించి తగిన చికిత్స అందించడంలో నిర్లక్ష్యం లేకుండా వ్యవహరించాలని అలాగే ఇంట్లో చక్కటి పోషకాహారాలతో వండుకున్న ఆహార పదార్థాలు తీసుకోవడం ద్వారా రోగనిరోధక శక్తిని పెంచుకోవడం ద్వారా రోగాలను అధిగమించవచ్చని ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి ఆశా కార్యకర్తలకు ఈ సందర్భంగా వైద్యాధికారి సూచించారు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి ఆరోగ్య విస్తరణాధికారి దేవా పబ్లిక్ హెల్త్ నర్స్ చంద్రకళ సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్ నాగు బండి వెంకటేశ్వర్లు గుజ్జ విజయ వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని ఆలేరు ఎమ్మార్వో వినతి పత్రం సమర్పించిన భారతీయ జనతా యువమోర్చా....

**హైదరాబాద్ పెన్ పవర్:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కేంద్రంలో భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో సమస్యల పరిష్కరించాలని ఆలేరు ఎమ్మార్వో గారికి వినతి పత్రం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని తీవ్రమైన నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని అలాగే గ్రూప్ వన్ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని ప్రకారం 1:100 ప్రకారం మెయిన్ ఎగ్జామ్ కి అభ్యర్థులను అర్హత పెంచాలని అలాగే గ్రూప్ 2 3 పోస్టులను పెంచి నోటిఫికేషన్ ఎయ్యాలి అలాగే ప్రభుత్వ విడుదల చేసిన డీఎస్సీ పరీక్షల తేదీలను వాయిదా వేసి మెగా డేసి ప్రకటించాలని మహిళా అభ్యర్థులకు 33 % రిజర్వేషన్ను కేటాయించాలని వెంటనే జాబ్ క్యాలెండర్లను విడుదల చేయాలని బీజం డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్ ఉపాధ్యక్షులు కంతుల శంకర్ టౌన్ అధ్యక్షులు భోగి శివ, ఈ కార్యక్రమం పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యం కాపాడడంలో వైద్యుల పాత్ర కీలకం......






● జిల్లా కలెక్టర్ హనుమంత్ కె జెండగే.

**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రజల ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధతో వైద్యులు కీలక పాత్ర పోషిస్తారని జిల్లా కలెక్టర్ హనుమంత్ కె జండగే అన్నారు. డాక్టర్ బిసి రాయ్ జన్మదినోత్సవం డాక్టర్స్ డే సందర్భంగా సోమవారం రాత్రి భువనగిరి పట్టణంలోని వి కన్వెన్షన్ లో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మనకి ఏదైనా సమస్య వస్తే డాక్టర్ దగ్గరికి వెళ్తాం ప్రతి ప్రొఫెషన్కి ఓ టైమ్ అంటూ ఉంటుంది. కానీ, కొన్నింటికి అసలు టైమింగ్స్ అసలు ఉండవు. మనకి ఆరోగ్య సమస్యలు ఎప్పుడు ఎదురైతే అప్పుడు వెళ్తాం. మనం ఎలాంటి పరిస్థితుల్లో డాక్టర్ దగ్గరికి వెళ్లిన గాని డాక్టర్స్ మన ప్రాణాలను కాపాడడానికే శతవిధాల ప్రయత్నం చేస్తారని తెలిపారు. అమ్మ జన్మనిస్తే డాక్టర్లు పునర్జన్మనిస్తారని ఈ సందర్భంగా ఉన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్లు అందరూ కూడా తమ కుటుంబంతో ఉత్సాహంగా, ఆటపాటలతో, గడపకుండా కొత్త విషయాలను తెలుసుకునే విధంగా కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని తెలిపారు. డాక్టర్ గిరిధర్ ప్రసాద్ హార్ట్ ట్రాన్స్ ప్లాంటేషన్ గురించి డిజిటల్ స్క్రీన్ మీద వివరించారు. కార్యక్రమంలో డిఎంహెచ్వో డాక్టర్. యశోద, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ విజయ్ భార్గవ్, కార్యదర్శి,డాక్టర్ కృష్ణ చైతన్య, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీనరసింహారెడ్డి, వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ ,రాష్ట్ర కమిటీ సభ్యులు మహేందర్ రెడ్డి, రెడ్ క్రాస్ డివిజన్ కమిటీ చైర్మన్ సద్ది వెంకటరెడ్డి, డాక్టర్ స్నేహ శాంతి,డాక్టర్ చల్లా జయశ్రీ,రెడ్ క్రాస్ జిల్లా కమిటీ డైరెక్టర్లు శేక్ హమీద్ పాశ, అంజయ్య,రాంబాయి,జంపాల అంజయ్య, ఎస్పి ఉపేందర్, ఎస్పీ స్పందన,బండారు జయశ్రీ,లావణ్య, సిస్టర్ వెంకమ్మ,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలువురు డాక్టర్లను ఘనంగా సన్మానించారు.

# సింగరేణి బొగ్గు బ్లాకులను వేలం వేయడాన్ని వ్యతిరేకిస్తూ జులై 5 నుండి ఉద్యమ బాట.

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గుర్తింపు కార్మిక సంఘం ( ఏఐటియుసి) పిలుపు.




**హైదరాబాద్ పెన్ పవర్:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని శేషగిరి భవన్లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం సింగరేణి బొగ్గు బ్లాక్ లను వేలంపాట నుండి మినహాయించి సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేస్తూ జూలై 5 న సింగరేణి వ్యాప్తంగా అన్ని కలెక్టర్ ఆఫీసుల ముందు ధర్నా నిర్వహించి మెమోరండం ఇవ్వనున్నట్లు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ( ఏఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య పాల్గొని మాట్లాడుతూ బొగ్గు గనుల వేలం పాటను వ్యతిరేకిస్తూ జూలై 5న తెలంగాణ రాష్ట్రంలో సింగరేణి బందుకు పిలుపునిస్తున్నట్లు ప్రకటించారు. అదే విధంగా 6వ తేదీ నుండి 12 తేదీ వరకు కొత్తగూడెం ఏరియా ,కొత్తగూడెం కార్పొరేట్ ఆధ్వర్యంలో సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు రిలే నిరాహార దీక్షలు నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా జులై 15 న హైదరాబాదులో జరి జరిగే వేలం పాట వద్ద అన్ని కార్మిక సంఘాల నాయకులతో కలిసి ధర్నా నిర్వహించి ఐక్య కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్ కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గనిగల వీరస్వామి కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ కార్యదర్శి వట్టి కొండ మల్లికార్జునరావు కార్పొరేట్ కార్యదర్శి రమణ మూర్తి నాయకులు జక్కుల గట్టయ్య, కె. రాములు, కిష్టఫర్ ,హుమాయున్, ఎస్. నాగేశ్వరరావు, సందేబోయిన శ్రీనివాస్ ,సావటి స్వామి, ఉర్సు శివ దర్శన్ ,బండారి మల్లయ్య, ఈ. అనిల్ , సురేందర్ , బొట్ల లక్ష్మణ్ వసంత మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి కలెక్టర్ తో మీటైనా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**హైదరాబాద్ పెన్ పవర్:**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గారి కార్యాలయంలో కలెక్టర్ శశాంక్ గారిని కలిసి పలు విషయాల పై చర్చించారు. కొత్తూరు మండల పరిది లోని సిద్ధాపూర్ ప్రభుత్వ భూములపై వెంటనే సర్వే నిర్వహించి ప్రభుత్వ భూములను పేదలకు ఇళ్ళ స్థలాల కేటాయింపు కోసం ,ఆట స్థలానికి కేటాయించండి సిద్దపూర్ గ్రామంలో భూసేకరణ లో అవకతవకలకు గుర్తించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అలాగే భూములు కోల్పోయి పరిహారం పొందకుండా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు. అదేవిధంగా పలు సర్వే నెంబర్లలో పేదల ఇళ్ల నిర్మాణానికి ,అటస్థలాల కోసం కనీసం 15 నుంచి 20 ఎకరాల భూమిని సర్వే చేసి గుర్తించి ఇవ్వగలరని కోరారు కొందూర్గ్ మండల కేంద్రంలో నిర్మించ తలపెట్టిన స్టేడియం కోసం భూసేకరణ చేసి త్వరగా అప్పగించేందుకు తగు చర్యలు తీసుకోగలరని షాద్ నగర్ నియోజకవర్గం లో డబుల్ బెడ్ రూమ్ ల కేటాయింపుల్లో జరిగిన అవకతవకల పై వెంటనే సమగ్ర విచారణ జరిపి నిజమైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూంలు కేటాయింపులు జరిగేటట్టు చూడగలరని గత ప్రభుత్వంలో డబుల్ బెడ్రూంల కేటాయింపుల్లో ఎలాంటి నియమ నిబంధనలు పాటించకుండా, ఇష్టానురీతిగా తమ అనుచరులకి డబుల్ బెడ్ రూం లను కేటాయించారు.

# కోర్టు ఆదేశాలిచ్చింది.. అధికారులు అమలుచేయడం లేదు

- నీళ్లు, కరెంటు లేక ఏడేండ్లుగా కాలనీ వాసుల తీవ్ర ఇబ్బందులు
- ఏడేండ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించండి
- జిల్లా మంత్రులు, అధికారులు మా సమస్యలకు పరిష్కారం చూపండి
- విలేకరుల సమావేశంలో గ్రామీణ పేదల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తాళ్లూరి కృష్ణ




**హైదరాబాద్ పెన్ పవర్:**ఖమ్మం జిల్లా అర్బన్ మండలం వెలుగుమట్ల రెవెన్యూ వినోబా నవోదయ కాలనీ ప్రజలకు కనీస వసతులు నీళ్లు, కరెంటు కల్పించమని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిన అధికారులు పరిష్కరించడం లేదని నూతన ప్రభుత్వంలోని జిల్లా మంత్రులు మా సమస్యలను పరిష్కరించాలని గ్రామీణ పేదల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తాళ్లూరి కృష్ణ కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... గత ఐదేండ్లుగా ప్రత్యక్ష పోరాటం చేస్తున్న క్రమంలో హైకోర్టు వారి నుండి మంచి నీళ్ళు, కరెంట్ తో పాటు కనీస వసతులు కల్పించమని ఇచ్చిన ఉత్తర్వులను అధికారులు అమలుచేయడంలేదన్నారు. ఆ సమస్యల పరిష్కారం కొరకు స్థానిక కలెక్టర్ వారి కార్యాలయంకు కాలనీ ప్రజలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేసేందుకు పోలీస్ వారు అనుమతి ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. జిల్లా కలెక్టర్ కు హైకోర్టు ఉత్తర్వులతో పాటు మా సమస్యలను చెప్పుకునేందుకు అవకాశం ఇవ్వాలని, లేదా స్వయంగా కలెక్టర్ కాలనీని సందర్శించి సమస్యలు పరిష్కరించాలని వేడుకుంటున్నారు. గత ఏడేండ్లుగా పోరాడి ఇండ్ల స్థలాలు సాదించుకొని జీవనం కొనసాగిస్తున్నామని, కరెంట్, నీళ్లు కనీస వసతులు లేక పిల్లలతో కఠిక చీకటిలో దుర్భర జీవితం గడుపుతున్నామని జిల్లా మంత్రులు, నూతన జిల్లా అధికారులు మా సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా కమిటీ సభ్యులు కొప్పెర వెంకన్న, గ్రామీణ పేదల సంఘం జిల్లా కమిటీ సభ్యులు మంకిడి లింగరాజు, షేక్ అక్తర్ ఉన్నిషా బేగం, దంతోజు సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# మానాల సొసైటి ఆధ్వర్యంలో “రైతుబంధు” మహాజన సభ సమావేశం



**హైదరాబాద్ పెన్ పవర్:**:రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామములో మంగళవారం రైతు వేధిక వద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి,, – మానాల ఆధ్వర్యంలో ప్యాక్స్ చైర్మన్ ఏలేటి చిన్నారెడ్డి గారి అధ్యక్షతన రైతుబంధు పథకం పై “ప్రత్యేక మహాజన సభ” ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతుబందు పథకం పై రైతుల యొక్క అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ 10 ఎకరాల లోపు భూములు ఉన్న రైతులకు పథకాన్ని వర్తింపజేయాలని కోరారు. సాగు చేయని వ్యవసాయ భూములకు పెట్టుబడి సాయం నిలిపివేయాలన్నారు.రైతులందరికీ ఒకే విధంగా ఆర్థిక సహాయం అందజేయాలని పీఏసిఎస్ ఛైర్మన్ ఏలేటి చిన్నారెడ్డి అన్నారు. మండల వ్యసాయాధికారి దుర్గరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభిప్రాయాలను సేకరించాలన్న ఆదేశంతో సొసైటి లో ప్రజాభిప్రాయ సేకరణ జరుపుతున్నామని, అనంతరం వాటిని ప్రభుత్వానికి నివేదిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి మండల వైస్ ఎంపీపీ పీసరి చిన్న భూమయ్య, వ్యవసాయ విస్తరణాధికారి విజయ్, సొసైటి డైరెక్టర్లు జూల భూమన్న, జక్కు లింగారెడ్డి,బుర్ర శంకర్, బానోత్ గంగాధర్, రుద్రంగి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ శ్యామ్ సుందర్, సెక్రటరి రాజారాం, సిబ్బంది రవీందర్, శంకర్, నాయకులు జక్కు మోహన్, దేగవత్ తిరుపతి,జక్కుల లక్ష్మీనర్సయ్య, జక్కు వంశీ,తిక్క భూమయ్య, రైతులు కొమ్ముల తిరుపతి రెడ్డి, జక్కు చిన్నారెడ్డి, కోలా నారాయణ , దాసరి అశోక్, పుల్సింగ్ నాయక్,బిక్కన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన: ఎంపీపీ బుర్రరేఖ మహేందర్ గౌడ్..



**హైదరాబాద్ పెన్ పవర్:**అబ్దుల్లాపూర్మెట్ మండలంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆశీర్వాదంతో పలు అభివృద్ధి పనులను ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్గౌడ్ ప్రారంభించారు. అబ్దుల్లాపూర్మెట్ మండలం పరిధిలోని అబ్దుల్లాపూర్మెట్, బాటసింగారం, ఇనాంగూడ, లష్కర్ గూడ, కవాడిపల్లి, తారమతిపేట, గౌరెల్లీ, కుత్బుల్లాపూర్, గ్రామాలలో ఎన్.ఆర్.జి.సి నిధులు సుమారు 1కోటి 22 లక్షలు రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్లను ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్గౌడ్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో జెడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్, వైస్ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, స్థానిక ఎంపీటీసీలు తాటిపల్లి సౌమ్య రమేష్ గౌడ్, కేశెట్టి వెంకటేష్, చేగూరి వెంకటేష్, భీమగౌని భాస్కర్ గౌడ్, గ్యారా బాల లింగస్వామి, మండల్ కో-ఆప్షన్ మహమ్మద్ గౌస్ పాషా, ఎం.పి.డి.ఓ శ్రీవాణి, ఎం.పి.ఓ వినోద, డిఈఈ సయ్యద్ అహమ్మద్ అబ్బాస్, ఎఈ సూర్య తేజ, సంబంధిత ప్రభుత్వ అధికారులు, మండల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## అనుమానాథస్పద స్థితిలో వ్యక్తి మృతి.....ఆలస్యంగా వెలుగులోకి...!



**హైదరాబాద్ పెన్ పవర్:** మహబూబాబాద్ జిల్లాబ య్యారం... మండలంలోని ఉప్పలపాడు పంచాయతీ పరిధిలో లక్ష్మీ నరసింహ పురం గ్రామ సమీపంలో ఎస్సీ కాలనీ సమీపంలో వంగూరి మురళి(25) అనుమానా దస్పస్థితిలోఉరి వేసుకొని మృతి చెందాడు. మృతుడు గత నాలుగైదు రోజుల క్రితం మృత్యువాత పడినట్లు స్థానికులు తెలిపారు వారు తెలిపిన వివరాల ప్రకారం ముత్యాలమ్మ గూడెం లోని ట్రాక్టర్ డ్రైవర్ గా విధులు నిర్వహించేవాడని తెలిపారు గత 5 రోజులుగా మృతుడు ఇంటికి రాకుండా కనిపించకపోవడంతో మంగళవారం చుట్టుపక్కల వెతకడంతో ఓ చెట్టుకు ఉరివేసుకొని దుర్వాసనతో మృతుడు గుర్తుపట్టలేనంత స్థితిలో ఉన్నాడు.స్థానికులు ఎవరు కూడా మృతుడు వద్దకు వెళ్లేందుకు సహసం చేయలేదు మృతుడు తల్లి ఎల్లమ్మ మరణించిన వ్యక్తి తమ కుమారుడిదిగా నిర్ధారణ చేశారు. తమ కుమారుడు ఆత్మ హత్య చేసుకొనే పిరికి వాడు కాదని ,ఎవరో కావాలని చంపి ,ఆత్మ హత్యగా చిత్రీకరించారని అనుమానం వ్యక్తం చేశారు. దీనిపై స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారి ఫిర్యాదు మేరకు సిఐ రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఈనెల 30, 31న జరిగే ఎన్పిఆర్డి జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు వెంటనే 6000 పెన్షన్ ఇవ్వాలి
- ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్




**హైదరాబాద్ పెన్ పవర్:**వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి వలిగొండ మండల కమిటీ సమావేశం వలిగొండ టౌన్ లో బర్ల పార్వతి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇప్పటికి పది సంవత్సరాలు గడిచిన 300 రూపాయలు మాత్రమే ఇస్తుంది ఈరోజు వికలాంగులు 300 రూపాయల తో బతికే పరిస్థితి ఉన్నదా ఇది ఎంత దుర్మార్గం అందుకోసం వెంటనే 3000 రూపాయలు పెన్షన్ ఇచ్చి అమలు చేయాలని ఈరోజు వికలాంగుల సమస్యల పైన గవర్నమెంట్ వెంటనే ఆదుకోవాలని ఇప్పటికి కూడా వికలాంగులకు ఎలాంటి సాయం అందించే పరిస్థితి లేదు అందుకని వికలాంగులకు చిన్న వ్యాపారాల కోసం బ్యాంకుల ద్వారా ఎలాంటి చర్తులు లేకుండా 100% సబ్సిడీ తో 10 లక్షలు రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం అట్లాగే రాష్ట్ర ప్రభుత్వం వంద రోజులు కాగానే వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్ పెంచి ఇస్తామని చెప్పి ఇప్పటికి ఏడు నెలలు గడిచినా ఇంతవరకు పెన్షన్ ఇవ్వడం లేదు ఇప్పటికైనా 6000 రూపాయలు పెన్షన్ వెంటనే ఇవ్వాలని అందుకోసం రేపు మూడో తారీఖున జిల్లా కలెక్టరేట్ ముందు మహాధర్నా చేయడం జరుగుతుంది వెంటనే 6000 పెన్షన్ ఇవ్వాలని ఇవ్వకపోతే రాబోయే కాలంలో ముఖ్యమంత్రి కార్యాలయం ముట్టడిస్తాం వికలాంగులకు స్థానిక సమస్యలపై వికలాంగులకు ఐదు శాతం డబల్ బెడ్ రూమ్ ఇండ్లను కట్టిస్తామని చెప్పి ఇప్పటికీ కట్టి ఉన్న ఇండ్లను ఎక్కడ కూడా కేటాయించలేదు అందుకని వెంటనే డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలని భూమిలేని వాళ్లకు స్థలం ఇచ్చి ఇల్లు కట్టియాలని ఉపాధి అవకాశాలు లేక కనీసం వికలాంగుల పిల్లలను చదివించుకోలేకపోతున్నారు ఇది ప్రభుత్వమే చదివించే బాధ్యత తీసుకోవాలి వికలాంగులకు విద్య వైద్యం ఉపాధి భూమి ఇల్లు ఇవ్వాలని ఈరోజుఒక పెన్షన్ ఇవ్వంగనే సరిపోతుందా అందుకనే ప్రభుత్వం ఆలోచించాలి ఇయాల వికలాంగులకు ఎలాంటివి జరిగినా ప్రభుత్వమే బాధ్యత వహించి అన్ని రకాల వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు ఎన్ పి ఆర్ డి సిహెచ్ రేణుక ఎన్ పి ఆర్ డి మండల కార్యదర్శి కందుల కృష్ణమూర్తి దయ్యాల సత్తయ్య ఎదురు గట్ల కొమరమ్మ ఎదురుగట్ల రవి బోదాసు పద్మ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన మంత్రి కోమటిరెడ్డి

- బాలుడి వైద్య ఖర్చులకు రూ. 50 వేల ఆర్థిక సహాయం

**హైదరాబాద్ పెన్ పవర్:** తన కుమారుడి పేరు మీద ఏర్పాటు చేసిన ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఎన్నో నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసి, ఎంతోమంది పేద విద్యార్థులకు అండగా నిలిచి, నిరుపేదల ఆపద్బాంధవుడు అని పేరుగాంచి, పేద ప్రజల మన్ననలు పొందిన రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. తుంగతుర్తి నియోజకవర్గం లోని అడ్డగూడూరు మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన పరిగల మధు కుమారుడు యశ్వంత్ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఇట్టి విషయాన్ని యూత్ కాంగ్రెస్ నాయకుడు బైరెడ్డి సందీప్ రెడ్డి మంగళవారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారికి రూ.50 వేల ఆర్థిక సహాయం అందజేశారు. బాలుడి తల్లిదండ్రులకు మనోధైర్యాన్ని నింపిన మంత్రి కోమటిరెడ్డి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రికి బాలుడి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.



## సహఉద్యోగి కుటుంభాన్ని ఆదుకున్న కానిస్టేబుల్స్.

- 2,25,000 రూపాయలు అందజేత.



**హైదరాబాద్ పెన్ పవర్:**కొన్ని రోజుల క్రితం గూడూరు మండల కేంద్రంలో లారీ బోల్తా పడి మృతి చెందిన కానిస్టేబుల్ ధనసరి పాపారావు కుటుంబానికి సహ ఉద్యోగులు అయిన కానిస్టేబుల్ అందరూ కలిసి 2 లక్షల 25వేల రూపాయలను ఆ కుటుంబానికి అందజేశారు. ఉద్యోగంలో క్రమశిక్షణ కలిగి తోటి ఉద్యోగులతో కలిసిమెలిసి ఉండే పాపారావు నడు వారి మధ్యలో లేకపోవడం బాధాకరమని కానిస్టేబుల్ అందరూ కంటతడి పెట్టుకున్నారు. పాపారావు పిల్లల పేరు మీద పోస్ట్ ఆఫీస్ లో ఈ అమౌంట్ను ఫిక్స్ డిపాజిట్ చేశారు. అట్టి ఫిక్స్ డిపాజిట్ పాలసీని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ రామ్నాథ్ కేకన్ చేతుల మీదుగా ఆ కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, ఏ ఆర్ డి ఎస్పి శ్రీనివాస్ 2018 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షతన సర్వసభ్య సమావేశం..

**హైదరాబాద్ పెన్ పవర్:**హయత్ నగర్ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షతన చామ కృష్ణారెడ్డి సర్వసభ్య సమావేశంలో భాగంగా మన చిన్నరావిరాల, గువ్వలేటి, బండారవిరాల గ్రామ రైతులను సభ్యత్వం చేసుకోనికి జిల్లా అధికారులు, అధ్యక్షులు, డైరెక్టర్లు కలిసి తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీసీఓ నాగలింగ చారి, అసిస్టెంట్ రిజిస్టర్ సరస్వతి, వైస్ చైర్మన్ విజయలక్ష్మి, డాక్టర్లు ముత్యాల రాజశేఖర్ ముత్తడి సుధాకర్ రెడ్డి, పెద్దింటి నరసింహారెడ్డి, దోమలపెల్లి ఆంజనేయులు, గడ్డం యాదమ్మ, చిన్నరావిరాల రైతులు శ్రీసురకంటి వనజ



శ్రీనివాస్ రెడ్డి, కొలను శేఖర్ రెడ్డి, అబ్బాతిని బసవయ్య చింతల రామ్ రెడ్డి, నారెడ్డి బుచ్చి రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రామిడి రాజశేఖర్ రెడ్డి, చింతల యాదిరెడ్డి, చింతల సురేందర్ రెడ్డి, కళ్లెం ధర్మారెడ్డి, పబ్బతి కిషన్ గౌడ్, కొమురెల్లి చలమారెడ్డి, కారెడ్ల వెంకటరెడ్డి, కరెడ్ల నరసింహారెడ్డి, కారెడ్ల ఎల్లారెడ్డి, బద్దం బసవ రెడ్డి. నవరి అనంత రెడ్డి, వివిధ గ్రామాల రైతులు పాల్గొనడం జరిగింది.

## కాంట్రాక్ట్ వర్కర్స్ పెండింగ్ వేతనాలను విడుదల చేయాలి .

- ఐ యఫ్ టీయు జిల్లా నాయకులు అమర్లపుడి శరత్ .

**హైదరాబాద్ పెన్ పవర్:** ఖమ్మం జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటైజర్స్ సెక్యూరిటీ పేషంట్ కేర్ కాంట్రాక్ట్ వర్కర్స్ కు పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐ యఫ్ టీ యు )జిల్లా నాయకులు అమర్ల పుడి శరత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ హాస్పిటల్ లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సత్తుపల్లి ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న కార్మికులకు దాదాపుగా నాలుగు నెలల నుంచి వేతనాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉన్నదని కుటుంబ పోషణ కూడా గడపడం చాలా కష్టంగా మారిందని వారు అన్నారు. ప్రభుత్వ ఆస్పటల్ వెట్టిచాకిరి చేస్తున్న కార్మికులకు ప్రభుత్వాలు మారిన మంత్రులు మారిన కార్మికుల యొక్క జీవన స్థితి మారటం లేదని, కార్మికులకు జీఓ ప్రకరం ఇచ్చే వేతనాలు కూడా కార్మికులకు ఇవ్వటం లేదని కాంట్రాక్టర్లు మొత్తం కూడా కార్మికుల యొక్క కష్టాన్ని దోచుకుంటున్నారని వారు అన్నారు. సంవత్సరాల గడుతున్న హాస్పిటల్ లో పనిచేస్తున్నటువంటి కార్మికులకు ఇంతవరకు పిఎఫ్ నెంబర్లు ఇవ్వకుండా జీతం కట్ చేస్తున్నారని, హెల్త్ కార్డులు కూడా ఇంతవరకు ఇవ్వలేదని వారు అన్నారు. మార్చి నెల నుంచి జీతం లేక కార్మికుల అల్లాడుపోతున్నారని పెండింగ్లో ఉన్న వేతనాలను తక్షణమే విడుదల చేయాలని, కార్మికులకు పిఎఫ్ నెంబర్లు హెల్త్ కార్డులు,వెంటనే ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మొబైల్ కోర్టు ఆదేశాలను కొట్టేసిన హైకోర్టు..!!

- రెండేళ్ల పోరాటం తర్వాత ఊకె రాజేంద్ర ప్రసాద్ విజయం
- బాధితుడికి అండగా నిలిచిన హైకోర్టు అడ్వకేట్ వై.సోనాంజలి
- అండగా నిలిచిన పాత్రికేయులకు స్థానిక ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన బాదితులు



**హైదరాబాద్ పెన్ పవర్:**తప్పుడు పత్రాలను సృష్టించి కోర్టును తప్పుదోవ పట్టించి అన్యాయంగా భూమిని కబ్జా చేయాలని చూసిన కేసులో రాజాపురం గ్రామానికి చెందిన ఊకె రాజేంద్ర ప్రసాద్ ఎట్టకేలకు విజయం సాధించారు.

మడి వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ఈ భూమిని కాజేయడానికి చేసిన ప్రయత్నాలన్ని విఫలమయ్యాయి. తప్పుడు పత్రాలను సృష్టించి మొబైల్ కొర్టు ద్వారా భూమిని కాజేయాలనే దురాలోచనతో తాత్కాలిక ఆదేశాలను తెచ్చుకున్నా ఊకే రాజేంద్ర ప్రసాద్ తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో మొబైల్ కొర్టు ఆదేశాలను సవాలు చేశాడు. ఈ కేసు విషయంలో ప్రతివాది తెలంగాణ హైకోర్టులో కూడా తప్పుడు పత్రాలను సమర్పించారు. అయితే తెలంగాణ హైకోర్టు అసలు మొబైల్ కోర్ట్ ఇచ్చిన ఆదేశాలనే చెల్లవని స్పష్టం చేసింది. మొబైల్ కోర్టు ఇచ్చిన టెంపరరీ ఇంజక్షన్ ఆర్థర్ ని తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం కొట్టివేయడంతో ఊకె రాజేంద్ర ప్రసాద్ విజయం సాధించారు. ప్రతివాది అయిన మడి వెంకటేశ్వర్లు గౌరవ తెలంగాణ హైకోర్టుకు కూడా తప్పుడు పత్రాలను సమర్పించడంపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కేసులో మొదట హైకోర్టు స్టే విధించింది. దీనిపై ప్రతివాది స్టే ని తొలగించాలని హైకోర్టుని ప్రాధేయపడినా తెలంగాణ హైకోర్టు మాత్రం నిర్ద్వందంగా తోసిపుచ్చింది.

**సినిమా ఫక్కీలో కీలక మలుపులు**

రాజాపురం భూ వివాదంలో బాధితులు పడిన కష్టాలు అన్ని ఇన్ని కావు. సినిమాల్లో కూడా ఇలాంటి అనుభవాలు కనబడవంటే అతిశయోక్తి కాదు. దొంగ దస్తావేజులు సృష్టించి రాజేంద్ర ప్రసాద్ కుటుంబాన్ని బయటకు వెళ్లగొట్టాలని తీవ్రమైన ఒత్తిడికి గురి చేశారు. సినిమా ఫక్కీలో ఎయిర్ గన్ తీసుకువచ్చి గుండెలపై గురి పెట్టి బయటకు వెళ్ళకపోతే కాల్చి చంపుతామంటూ మడి వెంకటేశ్వర్లు కొడుకు మడి వినోద్ బాధితులను తీవ్రంగా బెదిరించడం ములకలపల్లి మండలంలో సంచలనం కలిగించింది. భూమి కోసం తుపాకులతో బెదిరించడం చూసి ఏజెన్సీ వాసులు భయాందోళనలకు గురయ్యారు. మండల ప్రజలు తుపాకి సంస్కృతి ఇక్కడ కూడా ఆరంభమైందేమో అని ఆశ్చర్య పడ్డారు. అంతేకాదు మండల వ్యాప్తంగా ఉన్న క్రైస్తవ సమాజం కూడా పాస్టర్లకు తుపాకులు ఎలా వచ్చాయో అని ముక్కున వేలేసుకున్నారు. ఒక్కసారిగా తుపాకులతో బెదిరించేసరికి రాజేంద్ర ప్రసాద్ కుటుంబం మరియు వారికి అండగా ఉన్న స్థానిక గ్రామ ప్రజలు భయపడిపోయారు. ఐతే ధైర్యం తెచ్చుకున్న గ్రామస్తులు ప్రతిఘటించడంతో మడి వెంకటేశ్వర్లు మడి వినోద్ సోయం సునీల్ సహా వారి అనుచరులు పదిమంది వెంట తెచ్చుకున్న కార్లలో పరారయ్యారు. దీంతో ఊకె రాజేంద్ర ప్రసాద్ కుటుంబం ఊపిరి పీల్చుకుంది. ఐతే మడి వెంకటేశ్వర్లు మళ్ళీ తాను సృష్టించిన దొంగ దస్తావేజులతో తప్పుడు పద్ధతుల్లో మొబైల్ కోర్టు నుండి టెంపరరీ ఇంజక్షన్ ఆర్థర్ తెచ్చుకుని బాధితులపై మళ్ళీ వేధింపులకు దిగాడు. దీంతో గత్యంతరం లేక ఊకె రాజేంద్ర ప్రసాద్ తెలంగాణ ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. ఈ కేసులో బాదితుని తరపున హైకోర్టు న్యాయవాది వై.సోనాంజలి తమ వాదనలు వినిపించారు. మొదటగా మడి వెంకటశ్వర్లు తెచ్చుకున్న తప్పుడు మొబైల్ కోర్టు ఆదేశాలపై హైకోర్టు స్టే విధించింది. ఈ స్టే ఆర్థర్ ను తీసివేయాలని ప్రతివాదులు ఎన్ని విధాల ప్రయత్నాలు చేసినా హైకోర్టు దానికి అనుమతించలేదు మరియు బాధితులకు అండగా నిలబడింది. చిట్టచివరకు భద్రాచలం మొబైల్ కోర్టు ఇచ్చిన ఆదేశాలను తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. దీంతో ఊకె రాజేంద్ర ప్రసాద్ కుటుంబం సంతోషం వ్యక్తం చేసారు. బాధితుల తరపున హై కోర్టులో వాదనలు వినిపించిన హైకోర్టు న్యాయవాది వై.సోనాంజలికి రాజేంద్ర ప్రసాద్ కుటుంబం తమ కృతజ్ఞతలు తెలిపారు.

# లయన్స్ సేవా తరుణి కి అవార్డుల పంట







**హైదరాబాద్ పెన్ పవర్:**2023-2024 సంవత్సరానికి గానుఆదివారం ఓపెన్ మైండ్స్ బిర్లా స్కూల్లోఅవార్డుల ప్రధానోత్సవం ఆదివారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా డిస్టిక్ 320%ట% గవర్నర్ లయన్స్ క్లబ్ సేవా తరుణి అందించిన సేవలను గుర్తించి అవార్డులను ప్రధానం చేశారు. ఇందులో డిస్ట్రిక్ట్ ఫస్ట్ బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు, ఫస్ట్ బెస్ట్ క్లబ్, ఫస్ట్ బెస్ట్ క్లబ్ బ్యానర్, ఫస్ట్ బెస్ట్ ఇన్ క్లబ్ ఎన్విరాన్మెంటల్ ప్రోగ్రామ్స్, ఫస్ట్ బెస్ట్ మజ్జిగా వితరణ, ఫస్ట్ బెస్ట్ ఇన్ యూత్, హంగర్ రిలీఫ్ బెస్ట్ సర్వీస్ డోనర్, సెకండ్ బెస్ట్ ఇన్ న్యూ వాయిస్, సెకండ్ బెస్ట్ డయాబెటిక్, స్క్రీనింగ్ క్యాంప్స్ కేటగిరీలకు అవార్డులు ప్రధానం చేశారు. అదేవిధంగా బెస్ట్ క్లబ్ సెక్రటరీ, బెస్ట్ హంగర్ రిలీఫ్ డోనర్ గా తుమ్మూరు శ్రీదేవి రెడ్డి, క్లబ్ ట్రెజరర్ వెస్ట్ అంగర్ రిలీఫ్ డోనర్ గా అవార్డు అందుకున్నారు, అలాగే బెస్ట్ రీజియన్ చైర్ పర్సన్, హైయెస్ట్ మెంబర్షిప్ గ్రోత్ రీజియన్ అవార్డు డాక్టర్ వి శారద, బెస్ట్ జోన్ చైర్ పర్సన్, బెస్ట్ మెంబర్షిప్ గ్రోత్ జోన్ అవార్డు డాక్టర్ ఎస్ నాగవాణి లు అవార్డులు అందుకున్న వారిలో ఉన్నారు. మొత్తం 18 అవార్డులు తీసుకున్న ఘనత సేవా తరుణి తరుని కి దక్కింది అన్నారు . ఈ సందర్భంగా ప్రెసిడెంట్ శైలజ మాట్లాడుతూ 2023 24 సంవత్సరానికి గాను పని చేసిన సర్వీస్ ప్రోగ్రామ్స్ గుర్తించి అవార్డులు ప్రధానం చేసిన లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ నడిపల్లి వెంకటేశ్వరరావు కి కృతజ్ఞతలు తెలిపారు.. అంతే కాకుండా నాకు అవార్డు రావడానికి నేను చేపట్టిన కార్యక్రమాల్లో నాకు సహకరించిన క్లబ్ సభ్యులకు, దాతలకు అందరికీ పేరుపేరునా ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు.

# పేద కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన జెడ్పిటిసి తాండ్ర విశాల రెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:**కేశంపేట మండల పరిధిలోని మంగళ గూడ గ్రామానికి చెందిన నీరు పేద కుటుంబానికి చెందిన పొరండ్ల పెంటయ్య చనిపోవడం జరిగింది ఆ విషయం తెలుసుకునీ ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడానికి పెద్ద మనసు తో ముందుకు వచ్చిన నాయకులు జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి 5000 ఎంపీటీసీ సురేష్ రెడ్డి 2000, నరేందర్ రెడ్డి 2000,శంకర్ రెడ్డి 3000,తదితరులు ఆర్థిక సహాయం చేయడం జరిగింది వారికి ఆ కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు.

# పర్యావరణ పరి రక్షణే ధ్యేయంగా ముందుకు సాగాలి.



- పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పిలుపు.

**హైదరాబాద్ పెన్ పవర్:**సింగరేణి రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ ఆధ్వర్యంలో జడ్పీ స్కూల్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు పాయ వెంకటేశ్వర్లు. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత చేపట్టాలని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు, సింగరేణి రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు మణుగూరు జడ్పీ స్కూల్ ఆవరణలో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి మనకు అన్ని ఇచ్చిందని కానీ ప్రకృతికి మనిషి ఏమి ఇస్తున్నాడు అంటే విధ్వంసమే ఇస్తున్నాడు అని సమాధానం వస్తున్నదని దాని పర్యవసనాన్ని అనుభవిస్తూనే ఉన్నామని అందుకు చక్కటి ఉదాహరణ కరోనా వైరస్ విజృంభణ అని గుర్తు చేశారు, ఇప్పటికైనా ప్రతి ఒక్కరు కళ్ళు తెరిచి పచ్చదనాన్ని పెంచే కార్యక్రమాలను చేపట్టాలని విద్యార్థుల్లో కూడా పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పై ఉందని ఆయన గుర్తు చేశారు, జడ్పీ స్కూల్ ఆవరణలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాల ని పట్టు దలతో కార్యక్రమం చేపట్టిన సామాజిక కార్యకర్త మంగీలాల్ నేతృత్వంలో రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు అన్ని విధాలుగా సహకరిస్తున్న సింగరేణి మణుగూరు ఏరియా యాజమాన్యానికి, జడ్పీ స్కూల్ ఉపాధ్యాయులను సిబ్బందిని విద్యార్థులను ఆయన అభి నందించారు ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా కో ఎడ్యుకేషన్ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జి.నాగ శ్రీ, పి జి హెచ్ ఎం , తాసిల్దార్ రాఘవరెడ్డి, ఎండిఓ, శ్రీనివాస్, మునిసిపల్ కమిషనర్, ఉమామహేశ్వరరావు, ఈ ఓ ఆర్ డి వెంకటేశ్వరరావు, స్కూల్ స్టాప్, బి కిషన్, కే రవికుమార్, కే పరమయ్య, బి శ్రీనివాసరావు, కే నాగేశ్వరరావు, సిహెచ్ సరిత, ఏ శేఖర్, వి కృష్ణమూర్తి, బి నరేష్, పి కోటేశ్వరరావు, సింగరేణి సివిల్ రైల్వే కాంట్రాక్ట్ కార్మికులు, యు శివరామకృష్ణ, కే గురుమూర్తి, జి నాగేశ్వరరావు, ఐ గోపి, కే నాగేశ్వరరావు, జి మధు బాబు, తదితరులు పాల్గొన్నారు